# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :బుధవారం 04 జూన్ 2025

DIGITAL EDITION


## నరేంధర్. సరెండర్

## అంటూ మోదీపై నిప్పులు!



**ప్రజా గొంతుక డెస్క్** పహల్గామ్ దాడి తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు.ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు లొంగిపోయారని ఆయన దుయ్యబట్టారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన పార్టీ సమావేశంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఆపరేషన్ సింధూర్ మొదలైన వెంటనే ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేశారని రాహుల్ గాంధీ ఆరోపించారు. 'మోదీజీ.. ఏం చేస్తున్నారు అని ట్రంప్ ఫోన్‌లో అడిగారు. 'నరేందర్.. సరెండర్' అనగానే మోదీ కాల్పుల విరమణ ప్రకటించారు. ట్రంప్ ఆదేశాలను మోదీ తూచా తప్పకుండా పాటించారు' అని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



**ప్రజా గొంతుక డెస్క్** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి కుంటుపడుతూ ఆత్మగౌరవం ప్రమాదంలోకి వెళ్తున్న నేపథ్యంలో తెలంగాణ జాగృతి సంస్థ సమస్థవంతంగా పనిచేస్తుందని ఆ సంస్థ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు.త్వరలో మరిన్ని కమిటీలు వేసి తెలంగాణ జాగృతిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.వారికి ఎమ్మెల్సీ కవిత కండువాలు కప్పి జాగృతిలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణవాదాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజా సేవ చేయడానికి యువతకు సరైన అవకాశాలు కల్పించడానికి తెలంగాణ జాగృతి సంస్థ ముందుందని అన్నారు. ప్రజల కోసం కష్టపడి చేయాలని, ప్రజా సమస్యలపై గళమెత్తాలని దిశానిర్దేశం చేశారు. జాగృతి సంస్థ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ఏ చిన్న కష్టమొచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




## ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి.

**ప్రజా గొంతుక డెస్క్** అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రుతు పవనాలు ఒడిశా ప్రాంతానికి సాధారణం కంటే వారం ముందుగానే ప్రవేశించాయి.అయితే తదుపరి పురోగతి లేకపోవడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రొజ్జు పండుగ వరకు రాష్ట్రవ్యాప్తంగా రుతు పవనాల కదలికలు లేకపోయే పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి రుతు పవనాలు తాత్కాలికంగా విరామం పొందినట్లేనని తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మొదట్లో చెల్లాచెదురుగా వర్షాలు కురిపించిన రుతుపవనాల ముందస్తు తిరోగమనం ఈ పరిస్థితికి కారణమని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఈనెల 6వ తేదీ వరకు 11 తీరప్రాంత జిల్లాల్లో వడగాడ్పుల వాతావరణం నేపథ్యంలో ఎల్లో అలెర్ట్ ఉంది. గత నెల 31 నుంచి రాష్ట్రంలో రుతుపవన వర్షాలు తగ్గాయి.

## ఐపీఎల్ విజేతగా ఆర్‌సీబీ

**ప్రజా గొంతుక డెస్క్** 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలిచింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ.. తొలి టైటిల్‌ను ముద్దాడింది. మంగళవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 6 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది.విజయంతో విరాట్ కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. జోష్ హాజెల్ వుడ్ ఆఖరి ఓవర్ పూర్తవ్వకముందే.. ఆర్‌సీబీ విజయం లాంఛనమవ్వగా.. కోహ్లీ చిన్నపిల్లాడిలా ఏడ్చాడు. ఆర్‌సీబీ విజయం ఖాయం కాగానే.. నేల కూలిన విరాట్.. కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.




## అయోధ్య రామదర్బార్ ప్రాణప్రతిష్ఠ...

**ప్రజా గొంతుక డెస్క్** తాజాగా అయోధ్యలోని రామమందిరం ప్రాంగణంలో ఈరోజు నుండి మరో ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుంది.



అదే రామ్ దర్బార్ ప్రాణప్రతిష్ఠ...ఈ ప్రాణప్రతిష్ఠ ఆచారం ఉదయం 6:30 గంటల నుంచి ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగుతుంది. జూన్ 5వ తేదీన ఈ ప్రాణప్రతిష్ఠ వేడుక ముగుస్తుంది.

## ఐఆర్ఎస్ అధికారి ఇంట్లో కిలోల కొద్దీ బంగారం

**ప్రజా గొంతుక డెస్క్** రాజధాని ఢిల్లీలో ఓ అవినీతి అధికారి గుట్టు బయటపడింది. ఇండియన్ రెవెన్యూ సర్వీసెస ( అధికారి ఇంట్లో భారీగా నగదు, బంగారం



బయటపడింది. సీనియర్ అధికారి అమిత్ కుమార్ సింగల్ ఇంటిపై సోమవారం సీబీఐ ఆకస్మిక దాడులు నిర్వహించింది.దాడుల్లో భారీగా నగదు, బంగారం, వెండి, ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ప్రకటించింది.



# ఆర్థిక సహాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 3:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికింద్లపూర్ గ్రామం లో మాజీ సర్పంచ్ చేగురి చెంద్ర గౌడ్ కుమారుడు ప్రభాకర్ గౌడ్ అనారోగ్యం మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త. వారి సొంత నిధులనుండి10,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.అలాగే సికింద్లపూర్ తాజా మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి వారి సొంత నిధుల నుండి ఆ కుటుంబానికి 5,000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రామారం నర్సిములు,చేగురి కుమార్ చేగురి నరేందర్,చేగురి వెంకటేష్,చేగురి నర్సింలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు షరతులు లేకుండా అమలు చేయాలి

బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ రమేష్ నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ రమేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు కేవలం ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉన్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలం కేవలం అరగుంట మాత్రమేనని, దీంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని ఆరోపించారు."ప్రభుత్వం నిబంధనల పేరుతో బిల్లులు చెల్లించకపోవడం దురదృష్టకరం. ఇళ్ల నిర్మాణానికి కనీసం తగిన స్థలం కేటాయించి, రూ. 5 లక్షల సహాయం అందించాలి. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకం వర్తింపచేయాలి," అని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన యువ వికాసం పథకంపై కూడా రమేష్ నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఓ వైపు సిబిల్ స్కోరు అనేది పథకానికి సంబంధం లేదని చెబుతూనే, మరో వైపు సిబిల్ స్కోరు ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేస్తున్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం సమయాన్ని వృథా చేస్తూ నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురి చేస్తోంది," అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పూర్తి చేసిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను కూడా కాంగ్రెస్ హయాంలో కట్టించారని దుష్ప్రచారం జరుగుతోందని బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ రమేష్ నాయక్ తెలిపారు. "రైతు భరోసా, మహిళలకు 2500 ఇచ్చే హామీలు ఇవాళ్లకు అమలు కావడం లేదు. పథకాలను దశల వారీగా అమలు చేస్తామన్న మాటలకు ఆచరణలో రూపం లేదు," అని మండిపడ్డారు.తుదగా, అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణ పరిమితికి తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని, పథకాల అమలులో స్పష్టమైన విధి విధానాలను వెంటనే ప్రకటించాలని బల్మూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాత్లావత్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.

# శ్రీ గురు పీఠంలో ప్రారంభమైన పూజ కార్యక్రమాలు.

పాల్గొన్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో,
పూజా కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ సభ్యులు భక్తులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 03:





శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గూడూర్ గ్రామం శివంపేట మండలం మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి సహిత కలియుగ అవతారుల దేవాలయం, ఆది వృక్షాల సహిత పంచవటి, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట సుముహూర్తాలు జూన్ 3,4,5 తేదీలలో వేదమూర్తులు ఆగమ శాస్త్ర పండితులు శ్రీ పుల్లేటికుర్తి గణపతి శర్మ, శ్రీ శాస్త్రుల వామన శర్మ గార్ల ఆధ్వర్యంలో దత్త స్వరూపులు శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురు పీఠాధిపతులు విశ్వ నగర్ గుంటూరు గారి కరకమలములతో శ్రీ దివ్య మూర్తుల ప్రాణప్రతిష్ట చేపడుతుంది. ఈ కార్యక్రమానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేయబడుతున్నవి, ఈ సందర్భంలో గూడూరు గ్రామం లోని గ్రామదేవతలకు భక్తాంజనేయ స్వామికి, శ్రీ గణపతి సహిత పార్వతీ సోమేశ్వర స్వామివారికి, ఇంటి దైవం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారికి, కులదైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి, మాతా పిత్రులను పూజించి జూన్ 5వ తారీఖున జరిగే దివ్యమూర్తుల ప్రాణ ప్రతిష్ట పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా విజయవంతంగా జరిగేలాగా దీవించమని ప్రార్థించడమైనది పై తెలిపిన పూజలను సూచిస్తూ భక్త మహాశయులందరికీ చిత్ర మాలికల ద్వారా తెలియజేస్తూ అందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాము భక్త మహాశయులందరూ 3,4,5 తేదీలలో శ్రీ గురు పీఠం గూడూర్ గ్రామంనకు విచ్చేసి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా ను దర్శించి సేవించి ఆ దివ్య గురు మూర్తుల కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

# విశ్వహిందూ పరిషత్ మెదక్ కార్యదర్శి గ్యాదరి రాజారాం పై దాడి చేసిన వారిని వెంటనేఅరెస్టు చేయాలి

మంచిర్యాల హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





మంచిర్యాల పట్టణంలో మంగళవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొందరు ముస్లిం ముకలు గోవుల అక్రమ రవాణా గోవధ నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు, మెదక్ విభాగం కార్యదర్శి గ్యాదరి రాజారాం 14 మంది యువకులు అడ్డుకున్నందుకు ముస్లిం ముకలు వారిపై విచక్షణ రహితంగా దాడులు చేసినారు దాడిలో గాయపడ్డ రాజారాంకు ఎలాంటి హాని కలిగి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే, అని దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసినారు ఇకపై దాడులకు ప్రతిదాడులకు హిందూ సమాజం సిద్దంగా ఉందని హెచ్చరించినా ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ఐక్యవేదిక కార్యదర్శి కర్ణ కంటి రవీందర్, రాష్ట్రీయ హిందూ పరిషత్ లీగల్ అడ్వైజర్ కొట్టి నటేశ్వర్, విశ్వహిందూ పరిషత్ కోశాధికారి బైరి విష్ణు దాస్, సందేశ్గుప్తా, శివాజీ సేన ఉదేయ్, శ్రీకాంత్,, సంతోష్, బద్రి నారాయణ, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 20 మంది లబ్ధిదారులకి ఇందిరమ్మ ప్రభుత్వం స్వంత ఇంటి కల కు భూమి పూజ

ఇండ్ల మంజూరు పత్రాలను అందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ )





తాండూర్ మండలం మంగళవారం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి కొత్తపల్లి గ్రామ పంచాయతీ పెగడపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నూతన ఇండ్ల మంజూరు పత్రాలను 20 మంది లబ్ధిదారులకు అందజేసినారు తరువాత భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూ భారతి సదస్సు కార్యక్రమం అధికారులతో కలిసి నిర్వహించినారుఅనంతరం ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చిన గొప్ప చట్టం భూ భారతి చట్టం సదస్సులో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్, వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసినారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ధరణి స్థానంలో భూభారతి తీసుకొస్తామని హామీ ఇచ్చినారు ఇచ్చిన మాట ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి తీసుకొచ్చాం గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకొని వచ్చింది అన్నారు ఈ కార్యక్రమంలో , ఆర్డీవో హరి కృష్ణ , ఎమ్మార్వో జోష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరం రవీందర్ రెడ్డి ఎండి ఈసా సలిగమ్ బానయ్య సిరంగి శంకర్ పేరం శ్రీనివాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఒయాసిస్ ఫర్టిలిటీ జనని యాత్రను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే

పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)






పరిగి నియోజకవర్గ పరిధిలోని పరిగి పట్టణ కేంద్రంలో, మినీ స్టేడియంలో ఓయాసిస్ పార్టీలిటి వారి ఆధ్వర్యంలో మెగా మొబైల్ ఫెర్టిలిటీ క్యాంప్ జనని యాత్రను స్థానిక నాయకులతో కలిసి పరిగి శాసనసభ్యులు వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి జెండా ఓపి ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పరిగి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో సంతానం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న దంపతులకు వైద్య నిపుణుల ద్వారా పలు రకాల సౌకర్యాలు టెస్టుల ద్వారా వైద్య సదుపాయం అందించడం, ఎంతో అభినందనీయం అని అన్నారు, వారితోపాటు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక సహాయం చేసిన చింతల కర్ణాకర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 3 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల యాదయ్య మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి బాధిత కుటుంబానికి తన యొక్క సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీకేఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## నూతన బోర్వెల్ ను ప్రారంభించిన చెన్నూరు

# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





చెన్నూరు మున్సిపాలిటీ మంగళవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి త్రాగునీటితో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులకి 6వ వార్డ్ 12వ వార్డ్‌లలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన బోర్‌వెల్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:ప్రజలకు త్రాగునీటి లభ్యత అనేది ప్రాథమిక హక్కు. కాలానుగుణంగా వడిగా నీటి సమస్యలు ఎదురవుతున్న నేపథ్యంలో, ప్రతి ఇంటికీ తాగునీరు అందేలా చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సమస్యలు విన్న వెంటనే స్పందించడం నా బాధ్యతగా భావిస్తున్నాను,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కామ్రేడ్ పగిళ్ల రామ్ రెడ్డి 8 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అమరజీవి కామ్రేడ్ పగిళ్ల రామ్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతి కార్యక్రమం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ అధ్యక్షతన రామ్ రెడ్డి చిన్న కొండూరు గ్రామానికి పార్టీకి ఎనలేని కృషి చేశారు.వారు పేద మధ్యతరగతి కుటుంబంలో పుట్టి ఎర్రజెండాకు అండగా ఉంటూ గ్రామాన్ని అనేక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొంటూ సర్పంచి ఎంపీటీసీగా గ్రామానికి మరుపురాని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు పార్టీకి అండగా నిలిచారు పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అరవయ్య పతాక ఆవిష్కరణ చేశారు. పార్టీ మండల కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ చెరుకు లక్ష్మమ్మ స్తూపానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక రాజు యాదగిరి చింతపల్లి నరసింహారెడ్డి ఎస్.కె ఇబ్రహీం మాంద్రకోటయ్య చెక్క శ్రీను తెగుళ్ల రమేష్ గడగోట్టి జంగయ్య చీమకండ్ల శ్రీరాములు చెక్క బిక్షం చెక్క పాపయ్య బక్క బొందయ్య చింతల మల్లేష్ ఎస్ కే షబ్బీర్ పగడాల యాదయ్య బోయిని పర్వతాలు పగిళ్ల రామ్ రెడ్డి కుటుంబ సభ్యులు పగిళ్ల శ్రీనివాసరెడ్డి పగిళ్ల మంజుల పగిళ్ల సత్తమ్మ ఈ కార్యక్రమంలో సుధాకర్ బాలు యాదయ్య పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి..

-సహాయ నిధి చెక్కులను అందజేసిన,-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):



సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మఅన్నారు.గద్వాల నియోజకవర్గ పరిధిలోని గట్టు, మల్దకల్ మండలాల లోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సరితమ్మ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన పద్మమ్మ 56,000/- మద్దెలబండ డోలు ఆంజనేయులు 32,000/- గట్టు మండలం అరగిద్ద తలారి నర్సింహులు 44,000/- బస్వాపూరం సంగీత 30,500/- అంతంపల్లి తోలు జ్యోతి 10,500/- లింగాపురం సుకుమార్ 22,000/- ముచ్చోనిపల్లి పవిత్ర 20,000/- వీరేష్ 12,000/- మిట్టదొడ్డి సంకటి తిమ్మక్క 14,000/- మొత్తం 2,41,000/- రూపాయల చెక్కులను నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అందజేశారు. చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు,సీనియర్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు,మాచర్ల వెంకటస్వామి గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,ధోని ఆంజనేయులు,సీసాలు వెంకట్ రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్,అమర వాయి జాన్,అంతంపల్లి ఆంజనేయు లు,ఉస్సేన్,నర్సింహులు,విశ్వనాథ గౌడ్, చంద్ర,లక్ష్మణ్, నర్సింహులు తదితరులు ఉన్నారు..

# ఇందిరమ్మ ఇండ్ల ను త్వరగా పూర్తిచేసుకునేలా. లబ్ధిదారులను ప్రోత్సహించాలి. జిల్లా కలెక్టర్

కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.
మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంధ చేసినారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలు పిట్టల రాధిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి %వీణా% తాసిల్దార్ మరియు స్పెషల్ ఆఫీసర్ దీహౌసింగ్ %రాజు% హౌసింగ్ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి..

-భూ భారతి కీలకంగా మారుతోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కుమార్ అన్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్3( ప్రజా గొంతుక ):



మంగళవరం గద్వాల మండలం అనంతపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ,రిజిస్ట్రార్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు,ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. వారి భూ సంబంధిత సమస్యలు అడిగి తెలుసుకుని, పరిష్కార మార్గాలపై సూచనలు ఇచ్చారు. అధికారులకు తగిన మార్గదర్శకాలు తెలియజేసి, సమస్యలు వేగంగా పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. భూ భారతి కార్యక్రమం ద్వారా గ్రామాలకు రెవెన్యూ అధికారులు వెళ్లి భూమి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో జూన్ 03 నుండి జూన్ 20 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. భూ సమస్యలు ఉంటే సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని రైతులకు సూచించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం అన్ని దరఖాస్తులు స్వీకరించేంత వరకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో బాధ్యతతో వ్యవహరిం చాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరిగే భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ అలివేలు, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్,రెవిన్యూ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు లిఫ్ట్ ద్వారా నీటిని తరలిస్తాం

మునుగోడులో ని యువ రైతుల శిక్షణ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు లోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువల పై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేది వ్యవసాయమని, ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ రైతులు ఎక్కువ రాబడిని పొందాలని ఆకాంక్షించారు. వ్యవసాయానికి ప్రధాన వనరు నీరెనని.ఆ నీటిని తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా యజ్ఞం చేస్తున్నామని, ఒకవైపు శివన్న గూడెం రిజర్వాయర్ కి నీటిని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తూనే,మరోవైపు చిన్న నీటి వనరుల ద్వారా భూగర్భ జలాలు పెంచే విధంగా మొదటి దశగా 148 చెరువులను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. ఉద్యానవన శాఖ రైతులు కొన్ని సమస్యలను గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను గౌరవ ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ సాగు చేస్తూ ఎక్కువ దిగుబడిని,అధిక రాబడి ని పొందుతున్న యువ రైతుల విజయ గాధలను ఇతర రైతులకు పరిచయం చేస్తూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆధునిక పద్ధతుల ద్వారా ఉద్యానవన శాఖ సలహాలు సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని ఈ సమావేశం ద్వారా రైతులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనంతరెడ్డి, మునుగోడు నియోజకవర్గ ఉద్యానవన శాఖ అధికారి విద్యాసాగర్, నియోజకవర్గంలోని యువ రైతులు అందరూ పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని..

మర్యాద పూర్వకంగా కలిసిన
కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):




తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఎమ్మెల్యే క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలపై,పార్టీ కార్యక్రమాల వ్యవహారాలపై మీనాక్షి నటరాజన్ ఆరా తీశారు.

# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన

**డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క....**

**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు**



జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాంమనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు.నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎందేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు.డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూమి అమ్మకాల కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు.భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు.భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు.ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్ డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు. భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు.గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్ డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రిందసర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు. భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు.భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు.గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జెడి ప్రసన్న లక్ష్మీ ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్ జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రివర్యులు హరిష్‌రావుపుట్టినరోజు వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మలిదశ ఉద్యమకారులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా మంగళ రోజున యాదాద్రి భువనగిరి చౌటుప్పల్ మండలంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో పుణ్య లింగేశ్వర స్వామికీ జలాభిషేకం చేయించి వారు మరియు వారి కుటుంబ సభ్యులతో నిండు నూరేళ్లుగా సుఖ సంతోషాలతో ఉండాలని ఇంకెన్నో శిఖరాలకు ఎదగాలని కోరుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ మునుగోడు నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు అన్నదానం కార్యక్రమం చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు పిల్లల మరి సాయికుమార్, మాదిరెడ్డి సాయి రెడ్డి బి ఆర్ ఎస్ వి చౌటుప్పల్ మండల్ నాయకులు,ఉడుగు రమేష్, నిఖిల్,ప్రవీణ్,చింటు, తతిరులు పాల్గొన్నారు.

## యోగదినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో 'యోగ వాక్'.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.




11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం "యోగ వాక్" నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ వీణ గారు జెండా ఊపి యోగా వాక్‌కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %-% "యోగ ద్వారా మానసిక, శారీరక దృఢత్వం పెరుగుతుంది. ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చు. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉంది, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉంది" అని తెలిపారు.ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. నహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగు, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజల్లో యోగ జాగ్రత్తలు, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది

# ప్రభుత్వం ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి రెండు వందల గజాల స్థలాన్ని ఉచితంగా ఇవ్వాలి

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ జూన్ 1వ తేదిన క్యాతనపల్లి మున్సిపాల్టీ 3వ పట్టణ మహాసభలు రామకృష్ణాపూర్ లోవిజయవంతంగా నిర్వహించినామని ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవెన శంకర్ రాష్ట్ర సమితి సభ్యులు పాల్గొనగా 80 మంది ప్రతినిధులతో ప్రతినిధుల సమావేశం నిర్వహించి 45 మంది పట్టణ కౌన్సిల్ 17 మంది కార్యవర్గం ఎన్నిక చేసి పట్టణ కార్యదర్శి గా మిట్టపల్లి శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని పేర్కొన్నారు అనంతరం పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినదని ఈ సందర్భంగా మీడియా సమావేశంలో తెలియజేశారుమహాసభలో నిర్ణయించిన ముఖ్య తీర్మానాలుక్యాతనపల్లి మున్సిపాల్టీ లో స్మశాన వాటిక ఏర్పాటు చేయాలి, ప్రైమరీ హెల్త్ సెంటర్లో సిబ్బందిని నియమించాలి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గతంలో కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని నిరుపేదలకు మనిషికి 200 గజాల చొప్పున ఇవ్వాలి అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీద స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణి ఠాగూర్ స్టేడియంలో అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ జిమ్ ఏర్పాటు చేయాలి రిటైర్డ్ కార్మికులకు సింగరేణి క్వార్టర్లు ఇవ్వాలి నాగపూర్ ప్యాసింజర్ రవీంద్ర ఖని స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలి గ్రామాలకు సంబంధించి అన్ని వార్డులలో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలి 76, జీవో లో ఆగిన పట్టాలను మళ్లీ తిరిగి ఇవ్వాలిఆసరా పెన్షన్లు బ్యాంకుల ద్వారా ఇవ్వాలి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి ఆర్కే 6 నుండి మంచిర్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి ఆర్కేపీలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి గద్దరాగడి, భగత్ సింగ్ నగర్ ఏరియాలో ఉన్న హై టెన్షన్ వైర్లు తొలగించాలి సింగరేణి యాజమాన్యం అండర్ గ్రౌండ్ మైన్స్ తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి పై తీర్మానాలను అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని ప్రజా ప్రతినిధులు కూడా స్పందించి పై సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరినారుపట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ కార్యదర్శి గ మళ్లీ నా మీద నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి పట్టణ కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా మహాసభల విజయవంతం కృషిచేసిన పార్టీ శ్రేణులకు సానుభూతిపరులకు ఆర్థికంగా సహకరించిన పుర ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు రాబోయే రోజుల్లో పార్టీ ప్రజాసంఘాల నిర్మాణానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ,వనం సత్యనారాయణ, మిట్టపల్లి పౌలు ,నక్క వెంకటస్వామి కాదండి సాంబయ్య ఎగుడ మొండి ,మాదాస్ శంకర్, మారపల్లి రవి ,బోయపోతుల కొమురయ్య ,గురువయ్య కె,దేవానంద్ , మురళి కొడగాని సాంబయ్య, మామిడి గోపి చీర్ల ముకుంద రెడ్డి గంగదారి మల్లయ్య మోతే రాయాలింగు పొతర్ల రాములు ఈరవేని రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.మంగళవారం మాచారెడ్డి కేంద్రంలో గజ్జ నాయక్ తండలో రైతు వేదిక నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, నేటి నుండి జూన్ 20వ తేదీ వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు.సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) విక్టర్, ఆర్డిఓ కామారెడ్డి వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు సరళ, ఎంపీడీవో , ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ ఆర్ ఓ దివ్య , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పరుగు పందెలు.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(%ూాూ+%), హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి జిల్లా వారు తెలియజేయునది ఏమనగా సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు వారి ఆధ్వర్యంలో ఈ నెల తేది:08.06.2025 రోజున నెక్లెస్ రోడ్, హైదరాబాద్ లో 3 %ఖవీ, 5 ఖవీ ఱ 21 ఖవీం% పరుగు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పరుగు పోటీలు ఫిట్నెస్ ను ప్రోత్సహించడంలో మరియు అథ్లెట్లు మరియు పౌరులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రోత్సహించడానికి సహాయపడుతుంది అని తెలియజేశారు.ఇట్టి తెలంగాణా రన్నర్లు -2025 లో ఆసక్తి గల క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు అని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి గారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తి వివరముల కొరకు సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు వారి యొక్క ఫోన్ నంబర్ : 9849493010 ను సంప్రదించగలరు.




# కోత్త పాలెం తండాలో నీటి ఎద్దడి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని కోత్త పాలెం తండాలో గత ఐదు రోజులుగా మీషన్ భగీరథ నీరు రావట్లేదని తండా వాసులు వాపోతున్నారు. ఐదు రోజుల నుంచి నీరు రావడం లేదని వాపోతున్నారు. తండా నుంచి 2 కి. మీ నడుచుకుంటూ పోలం దగ్గర ఉన్న బోరు ద్వారా నీరు తెచ్చు కుంటామని తండా వాసులు అంటు న్నారు. మీషన్ భగీరథ నీరు రాకపో వడంతో ప్రతిసారి పోలాల బాట పడుతున్నామని ఈ సమస్య పరిష్కారానికి తండా లో బోరు వేపియాలని తండా వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మీషన్ భగీరథ నీరు మా తండాకి విడుదల చేయాలని కోత్త పాలెం తండా వాసులు కోరుతున్నారు.

# గుక్కెడు నీటి కోసం ప్రాణాలతో చెలగాటం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటి పంపిణీ సరఫరా అంతరాయం ఏర్పడటం వల్ల ధరూర్ గ్రామంలో వాటర్ ట్యాంక్ పై నుండి ప్రజలు త్రాగడానికి బిందెల ద్వారా ప్రాణాలకు ప్రమాదం వున్న గుక్కెడు నీటి కోసం సాహసం చేస్తున్నారు. వీలైనంత త్వరగా నీటి సరఫరా అయ్యేటట్లు చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

ఎండి పాషా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడానికి ఎన్నికల్లో 6 గ్యారంటీలు. వందల హామీల తోటి తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చాక హామీలను తుంగలో తొక్కడం జరిగిందని మంగళవారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సంయుక్త సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి. ఆరు నెలలు దాటుతున్న నేటికీ రేషన్ కార్డులు రాక ప్రజలు తినటానికి తిండి లేక ఇబ్బంది గురవుతున్నారు. ప్రజా పాలనలో రేషన్ కార్డ్ పేర్లు వచ్చినప్పటికీ ఇంతవరకు రేషన్ కార్డులు రాకపోవడం విడ్డూరమని అన్నారు. ఇప్పుడు అధికారుల కు ఫిర్యాదు చేస్తే మీ సేవలో అప్లై చేసుకోమని చెబుతా ఉన్నారు.రేషన్ కార్డులు అందించక కాలయాపన చేయడమే అని అన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ.బత్తుల దాసు,బొడ్డు అంజిరెడ్డి. పాల్గొనడం జరిగింది.




# అయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా స్థిర ఆదాయాన్ని అందించే పంటగా నిలుస్తుందని.

-జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం ర్యాలంపాడు గ్రామంలో హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని స్వయంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఆయిల్ పామ్ సాగు ప్రాధాన్యత,దీని ద్వారా రైతులకు లభించే ఆదాయ మార్గాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఆయిల్ పామ్ ఒక శాశ్వత పెట్టుబడి లాంటి పంట %-% ఒకసారి నాటితే పలు సంవత్సరాలపాటు ఆదాయం ఇస్తుందని అన్నారు.ఇది నీటి వినియోగం తక్కువగా ఉండే పంటగా రైతులకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం ప్రోత్సాహక కార్యక్రమాల కారణంగా సాగు మరింత లాభదాయకంగా మారుతోందని అన్నారు.అనంతరం ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి తోటను అదనపు కలెక్టర్ పరిశీలించారు. మొక్కల పెరుగుదల,నిర్వహణ, నీటి సరఫరా తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి, తగిన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అక్బర్,రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభలను అడ్డుకుంటాం

టి యు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి

హైదరాబాద్ జూన్ 3 ప్రజా గొంతుక డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేటి వరకు జూన్ రెండున రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ వేడుకలు సందర్భంగా ఉద్యమకారులకు శుభవార్త చెప్తారని ఉద్యమకారులు ఆశించారు కానీ ముఖ్యమంత్రి ఉద్యమకారుల ప్రస్తావన చేయకపోవడంతో టి యు.టీజేసీ రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం బషీర్బాగ్.ప్రెస్ క్లబ్లో మంగళవారం విలేకరుల సమావేశంలో సెక్రటరీ జనరల్ ప్రఫుల రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకాలను గత ప్రభుత్వం మోసం చేసినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు ఆవిర్భావ వేడుకలు కూడా ఉద్యమకారుల ప్రస్తావన చేయకపోవడం.పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేపటి నుండే ముఖ్యమంత్రి సభ కార్యక్రమాలను అడ్డుకుంటామని కార్యచరణ ప్రకటించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు లేకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమకారుల సత్తా ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ బత్తుల సోమన్న మరో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోతి మాధవరెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమ కళాకారుల జాతీయ ప్రధాన కార్యదర్శి డోలక్. యాదగిరి..సుచరిత అంజలి అరుణ లావణ్య సుమతి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయము, నిజామాబాదు.



డోర్ నం: 6-2-190, సుభాష్ నగర్, నిజామాబాదు - 502002, ఫోన్ నెం. 08462-237774. కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, నిజామాబాదు, ఎన్వీరానమెంటల్ ఇంజనీర్ వారు కలెక్టర్ గారి ఆద్వర్యం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం" సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా అంతం చేద్దాం" అనే థీమ్ ను యునైటెడ్ నేషన్స్ ప్రకటించిన నేపద్యంలో భూమి, నీరు %ుఀ% వాయు సంరక్షణ, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించడం, మొక్కలు నాటడడం ద్వారా పచ్చదనం పెంచడం వంటి కార్యక్రమాల వలన కాలుష్యాన్నితగ్గించవచ్చని, ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ గారు పేర్కొన్నారు.

సం/-

జి. లక్ష్మణ్ ప్రసాద్,
పర్యావరణ ఇంజనీర్,
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి,

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సహకారం

ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు-పీసీసీ సభ్యులు పెండెం రామానంద్
ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే పేదల సొంతింటి కళ నెరవేరుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 334 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించి పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన 334 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, గత 10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి నర్సంపేట నియోజకవర్గంలో ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇవ్వలేదని అభివృద్ధిని మరిచి పరిపాలించారని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విడుదలవారీగా అమలు చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, తదితరులు పాల్గొన్నారు..



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలంలోని దేశాయిపల్లి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు,క్లస్టర్ ఇంచార్జీ ఇంగోళి రాజేశ్వరరావు గార్ల ఆధీనంలో దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తరేణి రాజబాబు ఆధ్వర్యంలో సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను భూస రమేష్ కు రూ॥14000-00 రూపాయలు, గాదం కొమురయ్య 23000-00 రూపాయలు, లాసాని ధనలక్ష్మి 6500-00 రూపాయలు, గాదం కొమురమ్మ 14000-00 లాసాని రజిత 18000-00 రూపాయల చొప్పున చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ డైరెక్టర్ భూతం సాంబయ్య దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి అసోల సురేష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ చల్ల నాగరాజు పార్టీ కార్యకర్తలు చల్ల సురేష్ పిండి రమణ చల్ల మల్లారావు తుత్తురు రాజు కాంటెవాడ రాజేశ్వరరావు పోగుల రాజు పాశం రవి గాదం రాజు లాసాని రవి తదితరులు పాల్గొన్నారు

# భూభారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం...

గండీడ్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
గండీడ్ జూన్ 3 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి,కప్లాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధిదారుల గృహ నిర్మాణాలకి స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే %ుఀ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. కప్లాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన భూ భారతి - రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలను పంపిణి చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని,ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని అన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో భూసమస్యల పరిష్కారం కోసం కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు,సమయం వృథా అయ్యేదే తప్ప సమస్య పరిష్కారమయ్యేది కాదన్నారు. భూభారతి చట్టంతో ఎన్నో ఏండ్లుగా పేరుకుపోయిన సమస్యలకు పరిష్కారం లభించనుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో. గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న, తహసిల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో దేవన్న, డిప్యూటీ తహసిల్దార్ మాధవి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బాలయ్య, సుదర్శన్ రావు, రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినచో చర్యలు తప్పవు

రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ
ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల మంగళవారం రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎం ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారుడీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-06-2025 నుండి 01-07-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఋ% )నుండి (ఎఫ్ ) మరియు 22 (2) ( ఏ) %ుఀ% ( బి), %ుఀ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ ఎల్ ఎక్స్ ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-06-2025 ఉదయం 6:00 నుండి 01-07- 2025 ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

# మాదిగ శాసనసభ్యులకు మంత్రి పదవులు కేటాయించాలి

నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న
ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 3)సూర్యాపేట:

మాదిగ శాసనసభ్యులకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులు కేటాయించాలని నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా మాదిగలకు మంత్రి పదవులు కేటాయించడం లేదని, గతంలో సీనియర్ శాసనసభ్యులు మాజీ మంత్రి, మోత్కుపల్లి నరసింహులుకు మాత్రమే మంత్రి పదవి చోటు దక్కిందని అన్నారు. సామాజికపరంగా ఇతర సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తున్నప్పుడు మాదిగలకు ఎందుకు కేటాయించరని మంత్రి పదవి మాదిగ శాసనసభ్యుల హక్కు అని తెలిపారు. రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం 2011 జనాభా లెక్కల ప్రకారం 33 లక్షల మాదిగ జనాభా, తొమ్మిది శాతం ఉన్న మాదిగలకు ఉత్తర తెలంగాణలో ఒకరికి, దక్షిణ తెలంగాణలో ఒకరికి మంత్రి పదవులు కల్పించాలని, ఇటీవల గెలిచిన సీనియర్ శాసనసభ్యులకు మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులు చోటు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# వర్కింగ్ టైం లో మండల విద్యాధికారి కార్యాలయాన్ని తాళాలు వేసుకోవడం సిగ్గుచేటు

ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సీపతి వినయ్ డిమాండ్

జూన్ 3 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ ప్రతినిధి ప్రసాద్:




ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ధర్మసాగర్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన నాయకులను ఎంఈఓ అందుబాటులో లేకుండా ఉన్న సిబ్బంది వినతిపత్రం తీసుకోకుండా ఎంఈఓ కు సమస్యలపై వినతిపత్రం ఇస్తాం అని ఫోన్లో సంప్రదించగా నేను ఇప్పుడు లేను నేను ఉన్నప్పుడు రండి అని వివాదాస్పదంగా మాట్లాడం సిగ్గుచేటు వినతిపత్రం తీసుకోవడానికి ఎవరు స్పందించకపోగా తిరిగి ఒక మండల విద్యా అధికారి కార్యాలయాన్ని వర్కింగ్ టైం లో తాళాలు వేసుకొని వెళ్లడం అత్యంత దుర్మార్గం వెంటనే మండల విద్యాధికారి రాందస్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం దీనిపై డిఈఓ వసంత స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ జూన్ 12న విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్నందున మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర కేంద్రం పిలుపులో భాగంగా తీసుకొని వస్తే స్పందించకుండా ఆఫీసుకు తాళాలు పెట్టుకోవడం అత్యంత దుర్మార్గం వెంటనే ధర్మసాగర్ మండల విద్యాధికారి రాందస్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారువివరు అందుబాటు లేకపోవడంతో తాళాలు వేస్తున్న ఆఫీస్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారన్నారు దాంతోపాటు ప్రైమరీ అప్పర్ ప్రైమరీ హై స్కూల్ పాఠశాలలో కొన్నిటికి ప్రహరీ గోడ లేకపోవడం కొన్ని పాఠశాలలో కనీస వాటర్ సౌకర్యం లేకపోవడం పాఠశాలలు పరిశుభ్రం చేయడానికి స్వావెంజర్లు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడే అవకాశం ఉందని విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఏఐఎస్ఎఫ్ ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చేరన్, కోటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.....

# ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమం లో పాల్గొన్న రైతులు

– రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన కిట్ల

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ శాస్త్ర వేత్త విజయ భాస్కర్ మరియు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొని రైతులకు వరిలో కే ఎన్ ఎం,7715, కే ఎన్ ఎమ్, 12510, కే ఎన్ ఎం, 118, కే ఎన్ ఎం, 1638 అనే రకాలు మరియు పెసర లో ఎం జి జి, 295 అనే రకాన్ని రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన కిట్ల చొప్పున రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,, రైతు సోదరులు ప్రభుత్వం చేపట్టిన ఈ నాణ్యమైన విత్తనాల సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్థాయి లో అధికారులు శాస్త్రవేత్తలు సలహాలు సూచనల తో రైతు స్థాయి లో నీ నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేసుకోవచ్చు అని ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మండలం లో 11 రెవెన్యూ గ్రామాలకు గాను 22 వరి 11 పెసర విత్తన మినీ కిట్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తకు కన్నీటి వీడ్కోలు..

ఘన నివాళి అర్పించిన పార్టీ శ్రేణులు..

తిరుమలాయపాలెం.ప్రజా గొంతుక న్యూస్





గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ. హైదరాబాద్ నగరంలోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన బిఆర్ఎస్ కార్యకర్త కు. పార్టీ శ్రేణులు మంగళవారం ఘన నివాళు లర్పించారు..ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల హస్నాబాద్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త . పల్లి వెంకటేష్ (32) అనే కార్యకర్త. గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా అతడి ఆరోగ్యం రోజు రోజుకి విషమించడంతో. అక్కడ వైద్యాధికారులు మెరుగైన చికిత్స కోసం. హైదరాబాదు నగరం. తీసుకెళ్లాలని తెలిపారు. హైదరాబాద్ నగరంని ఓ ప్రైవేటు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ. సోమవారం తుదిశ్వాస విడిచాడు. విషయం తెలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఆయన భౌతిక గాయాన్ని సందర్శించి. నివాళులు అర్పించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మృతి పట్ల పలువురు నాయకులు. మృతుడి కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపారు. గ్రామ టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్త వెంకన్న , మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, మాజీ ఉపసర్పంచ్ బండారు సత్తి రెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు కొప్పూరి సత్తిరెడ్డి,మోటపోతుల శ్రీనివాసరావు, పల్లి నాగేశ్వరావు, పల్లి భాస్కరరావు పసలాది మధు, అనుభూతుల సత్తిబాబు. బాధిక ఉప్పయ్య, పసలాద లాలు, మాగి ఉపేందర్, మాగి లక్ష్మయ్య, మాగి బాబు, మాగి రాంబాబు,నవీన్, అనిల్, నాగరాజ్. మధు. విగ్నేష్,మల్లేష్,నరేష్ పాల్గొన్నారు,

# ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాల ముద్దు ...

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్





తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించలని. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాల కి ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం వి ఎన్ జ్యోతి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని బిచ్చరాజు పల్లి తండా బలరాం తండా వేదుల చెరువు తిరుమలాయపాలెం ఖమ్మం రూరల్ మండలం కాచిరాజు గూడెం ఆయా గ్రామాల్లో కి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తే వేలాది రూపాయలు కట్టాల్సి వస్తుందని అదే ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని.విశాలమైన తరగతి గదులు ఆటస్థలులు ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విద్యార్థుల తల్లిదండ్రులకు. సూచించారు ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్సు పుస్తకాలు. వర్క్ బుక్కులు. ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని. ఈ సందర్భంగా తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరిలోని ప్రభుత్వ పాఠశాల కోసం కూడా ఏకమై పాఠశాలలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ఉపాధ్యాయులు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని లక్ష్యంతో పని చేస్తున్నామని ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు – మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలని పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించితే వారి భవిష్యత్తుకు విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం వి ఎం జ్యోతి ఉపాధ్యాయులు బిఎఫ్ వాలి టి తులసి పి లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యలకు మన ప్రజా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తుంది.

మహమ్మదాబాద్ మండలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

మహమ్మదాబాద్ జూన్ 3 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం సంగాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా లబ్ధిదారులు గృహ నిర్మాణానికి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పరిగి ఎమ్మెల్యే %వ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు శంకుస్థాపన చేశారు.సంగాయపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన భూ భారతి – రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం – రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా రైతులకు విత్తనాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో. మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శంతి రంగ్య నాయక్, గిరిధర్ రెడ్డి, ముకుంద, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న క్రికెట్ క్రీడలు

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 3)సూర్యాపేట:

జిల్లా కేంద్రం కుడకుడ లోని ఎస్ జి ఎం క్రికెట్ గ్రౌండ్లో బిపిఎల్ తరహాలో జిజేఆర్ సూర్యాపేట నియోజకవర్గం ప్రీమియం లీగ్ 9వ రోజు మంగళవారం క్రికెట్ క్రీడలు ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. మొదటి మ్యాచ్ లో ఆర్ జె ఎస్ వర్సెస్ ఎస్ సి సి ల తలపడగా ఆర్ జె ఎస్ గెలుపొందారు. రెండో మ్యాచ్లో కే ఎల్ ఎస్ సి వర్సెస్ బిసిసి తలపడగా కే ఎల్ ఎస్ సి గెలుపొందారు. మూడో మ్యాచ్లో ఎస్ ఆర్ సి వర్సెస్ సిటీ టాలెంట్ బాయ్స్ తలపడగా ఎస్ ఆర్ సి గెలుపొందారు. క్రికెట్ ప్రీమియర్ లీగ్ భోజనం దాత ప్రారంభం నుంచి ముగిసే వరకు వెన్న రవితేజ రెడ్డి వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి అనిల్ రెడ్డి, వెన్న రవితేజ రెడ్డి,మణి,వెలుగు దేవి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.





## విశ్రాంత పోలీస్ అధికారులు వ్యక్తిగత ఆరోగ్యం శ్రద్ధ దృష్టి పెట్టాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో డిసిపి జనార్ధన్,ఎస్.ఐలు ఆలీ మహమ్మద్,అఫ్జల్‌పాషా,రాజీరెడ్డి,పురుషోత్తం,మహేందర్ రావు,క్రిస్టా చారి,యాకూబ్ అలీ,ఏఎస్ఐ భీంరాజు,హెడ్ కానిస్టేబుల్ రమేష్,గుప్తా,కానిస్టేబుల్ కొండయ్య వున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తుందని,నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని,మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు,ఆర్.ఐలు,ఆర్.ఎస్.ఐలు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.




## ప్రైవేటు బడి వద్దు- ప్రభుత్వ బడే ముద్దు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మండల కేంద్రమైన రాజోలిలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఓ వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడే ముద్దు అంటూ క్లాస్ కార్డులు చేతబట్టి పురవీధుల గుండా ర్యాలీగా చేపట్టారు. రాజోలిలోని పాత పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ప్రాథమిక పాఠశాల ని దాతల సహకారంతో డిజిటల్ స్కూల్ గా మార్చడం జరిగింది .పేద విద్యార్థులకు వరంగా రాష్ట్రస్థాయిలోనే మొదటిసారిగా ప్రాథమిక పాఠశాలనీ డిజిటల్ పాఠశాలగా ,కార్పొరేట్ స్థాయిలో తయారు చేయడం జరిగిందని ,ఇది రాజోలి గ్రామ తల్లిదండ్రులకు ఒక గొప్ప అవకాశం అని, మీ పిల్లలని ఈ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేయగలరని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం తెలియజేశారు.



## భూభారతి ఘట్టాన్ని వినియోగించుకోవాలి...అడిషనల కలెక్టర్ రోహిత్ సింగ్....

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట //

తెలంగాణ భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో భాగంగా జనగామ అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ బొమ్మకుర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన సభను ఆకస్మికంగా సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. , ఈ సందర్భంగా రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్మెట తహసిల్దార్ రామానుజ చారి, డిప్యూటీ తాసిల్దార్ వేణు, రికార్డ్ అసిస్టెంట్ సాయిబాబా సీనియర్ అసిస్టెంట్ యాదయ్య జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## చేతి వృత్తుల వారు ఆన్లైన్లో విశ్వకర్మ యోజన పథకంను పేరు నమోదు చేసుకోవాలి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం కింద వివిధ చేతి వృత్తుల వారు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకోవడం జరిగింది కొంతమందికి ట్రైనింగ్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది.. కానీ వారికి బ్యాంకుల నుండి చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయి..మరియు కొన్ని మండలా లలో గ్రామ కార్యదర్శి మాకు లాగిన్ కాలేదని అర్జి ధరలకు చెప్పడం జరుగుతుంది కావున పై సమస్యలు దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం సక్రమంగా అమలయ్యే విధంగా చూడగలరని ఈరోజు జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర రావ్ గారికి వినతి పత్రం ఇచ్చిన మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ..ఈ కార్యక్రమంలో గద్వాల పోటీ చేసినఅభ్యర్థి బలిగేరా శివారెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు సంజీవ రెడ్డి, డబ్బిలేటి నరసింహా మండల అధ్యక్షులు గోపాల కృష్ణ శేషిల్,నాగరాజు,తదితరులు ఉన్నారు..

## చోరీల పై ఫోకస్ పెట్టండి:-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీల నియంత్రణపై ప్రతి పోలీస్ అధికారి నజర్ పెట్టాలని వరంగల్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు.వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు.వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆస్తి నేరాలపై సమీక్షా జరిపారు.ఇందులో ప్రధానంగా పెండింగ్ చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్,సోమ్ము రికవరీ,పెండింగ్ లో వున్న చోరీ కేసులు,నిందితుల అరెస్ట్ పై సీపీ సమీక్ష జరపడం తో పాటు,సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న ఇతర కేసులపై సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని,కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకై సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలను భాగస్వాములను చేయడంతో సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగహన కల్పించాలని.నేరాలకు సంబంధించి అధికారులు దర్యాప్తు సమయం లో టెక్నాలజీ తో పాటు శాస్త్రీయ పద్ధతిలో దర్యాప్తు చేపట్టాలని,చోరీలపై పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యంగా వాహనాల చోరీలకు సంబంధించి వాహనాలను ఇంటిలో పార్కింగ్ చేసుకోనే విధంగా ప్రజలకు సూచించాలని సీపీ తెలియజేసారు.రాబోవు బక్రీద్ పండుగను దృష్టి లో పెట్టుకొని మూగజీవాల రవాణా పై ప్రత్యేక దృష్టి పెట్టడం పాటు,పండుగ వేళ దర్గాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలని.వరంగల్ కు వున్న కీర్తి ప్రతిష్టలకు తగ్గట్లుగా పోలీసింగ్ వుండాలి.ప్రతి పోలీస్ బేసిక్ పోలీసింగ్ పై దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా,రాజమహేంద్రనాయక్,అంకిత్‌కుమార్,జనగాం ఏఎస్పీ చైతన్య, అదనపు డిసిపిలు రవి,సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు,ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది గడ్డం శేఖర్ యాదవ్

ప్రజా గొంతుక /శంషాబాద్ మండలం,



ముచింతల్ గ్రామంలో,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై శంషాబాద్ మండలం ముచింతల్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శంషాబాద్ తహసీల్దార్ రవిందర్ దత్తు, ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శంషాబాద్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్,మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా గ్రామీణ ప్రజలకు భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి కొత్త దారి తెరుచుకుంది. దీనివల్ల భూముల పట్టాదారులకు హక్కులు మరింత బలపడతాయి. ఈ చట్టాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో అర్థం చేసుకొని ఉపయోగించుకోవాలి” అని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్కుడ ఎంపీటీసీ అశోక్, జొన్నడ రఘు, బిర్ల కృష్ణయ్య, కొత్త రాకేష్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.అధికారులతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై చట్టానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

## గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడి చేసిన పొత్కపల్లి పోలీసులు...

– గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై దాడి చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం మరియు 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ.. గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ రాము లు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండలంలో రెవేన్యూ సదస్సు 95 దరఖాస్తులు అందినవి

జూన్ 3 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండలంలోని సోమదేవరపల్లి గ్రామంలో నేడు నిర్వహించిన రేవేన్యూ సదస్సులో 95 దరఖాస్తులు అందాయి వీటిలో 2 దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడం జరిగింది ఈ సమావేశంలో ఎక్కువగా సాదా బైనమా కేసులు ఉండగా 4 సక్సెస్ అయినా కేసులు మరియు 4 %=శీ= ఖజూజూముశ్రీ% కేసులు కూడా నమోదయ్యాయి రెవిన్యూ అధికారులు గ్రామ ప్రజలతో సమన్వయం చేస్తూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు ఇటువంటి సదస్సులు ప్రజల సమస్యలపై అర్థం చేసుకోవడానికి మరియు స్పందించడానికి మంచి అవకాశాలను అందిస్తున్నాయనీ వారు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గుత్తికొండ సదానందం, నాయబ్ తహసీల్దార్ సంతోష్ కుమార్, ఇతర ఇద్దరు గిర్దవారులు మరియు ఇతర సిబ్బందీ పాల్గొన్నారు సదస్సు విజయవంతంగా నిర్వహించినారు సంబంధిత అధికారులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....



## వరంగల్ జిల్లాలో కరోనా కలకలం...

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ ఎంజీఎం సమీపంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ఆరుగురికి కరోనగా నిర్ధారణ.గత మూడు రోజులుగా దగ్గు జలుబు జ్వరంతో బాధపడుతున్న బాధితులు.అనుమానం వచ్చి ప్రైవేట్ హాస్పిటల్ ను ఆశ్రయించి,టెస్టులు చేయగా పాజిటివ్ గా నిర్ధారణ అయినట్లు సమాచారం.అప్రమత్తమైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి ప్రజాగొంతుక,చౌడాపూర్:



రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.చౌడపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో పరిగి శాసన సృభులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ,రైతుల సందేహాలను నివృత్తి చేశారు.భూ సమస్యలు పరిష్కరించి,రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రస్తుతం మండలంలోని , రెవెన్యూ గ్రామాలలో జూన్ 11వ తేదీ వరకు సదస్సులు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.చౌడాపూర్ మండలంలో తహసీల్దార్ వహీదా కాతున్ నేతృత్వంలో ప్రతి రోజు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిపేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు,వారసత్వ భూములు,భూ స్వభావం తప్పులు,నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు,సర్వే నెంబర్ మిస్సింగ్,పట్టా పాస్ బుక్స్ లేకపోవడం,ప్రభుత్వ భూములను నవీకరించడం,సాదాబైనామా కేసులు,హద్దుల నిర్ధారణ,పార్ట్-బిలో చేర్చిన భూముల సమస్యలు,భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి,నిర్దేశిత గడువు లోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ ఆయా గ్రామాలలో అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహిసిల్దార్ వహీదా కాతున్,ఎంపిడిఒ సోమలింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, ఎఎంసి వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ, పెద్దలు నర్సింహా రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,చాకల్ పల్లి శేకర్,గోపాల్ నాయక్,శ్రీనివాస్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో రాజ్యాంగ నిర్మాత,భారతరత్న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాగొంతుక /ఇనుగుర్తి /జూన్/3



నాయకులు రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి,ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలను పరిమితం చేసి,ఆ తర్వాత సమయానంతా గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి,అన్ని వర్గాల సంక్షేమానికి కేటాయిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరిగింది.ఇనుగుర్తి,దాని పరిసర గ్రామాలకు చెందిన వేలాదిమంది హర్షధ్వానాలు,జైభీమ్ నినాదాల మధ్య ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్,ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి,లోకసభ సభ్యులు బలరాం నాయక్,ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎమ్మెల్యేలు మురళీనాయక్, డాక్టర్ రాంచంద్రనాయక్, బీఆర్ఎస్ నాయకులు, ఐపీఎస్ మాజీ అధికారి డాక్టర్ ఆర్.ఏస్.ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితర ప్రముఖులతో కలిసి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఆ తర్వాత జరిగిన సభకు హాజరైన అతిథులపై గ్రామస్తులు, బాలబాలికలు పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు.అతిథులకు ఎంపీ రవిచంద్ర తమ్ముడు వెంకటేశ్వర్లు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, మహనీయులు అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన అందరివారని స్పష్టం చేశారు.అంబేద్కర్ లేని రాజ్యాంగాన్ని మనం ఊహించలేమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని,అభ్యున్నతిని ఆకాంక్షించిన గొప్ప సామాజిక విప్లవకారులని కొనియాడారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయ,విద్యా,ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్స్ అమలవుతున్నాయని ఎంపీ రవిచంద్ర వివరించారు.దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి కోట్లాది మంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన ఆ మహనీయుని విగ్రహాన్ని మనమిప్పుడు ఆవిష్కరించుకోవడం ఆనందదాయకం అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తనను రెండు మార్లు పెద్దల సభ రాజ్యసభకు పంపారని,ఆయన్ను ఒప్పించి ఇనుగుర్తికి మండల కేంద్రాన్ని తీసుకొచ్చానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇంతకుముందు ఇది కేసముద్రం మండలంలో ఉండేదని, ఇప్పుడు ఈ రెండింటిని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత తనతో పాటు ఈ వేదికపై ఆసీనులైన నాయకులందరిపై ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి సల్పుతున్నారని,కొత్తగా ఏర్పాటైన ఇనుగుర్తిపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నానన్నారు.మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు బాల్యంలో ఇనుగుర్తిలోనే చదువుకున్నారని, 1921లో మొట్టమొదటి తెలుగు పత్రిక కూడా ఇక్కడ నుంచే వచ్చిందని,ఈ గ్రామం వాలీబాల్ ఆటకు పేరుగాంచిన విషయం అందరికి తెలిసిందేనని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఇంతటి చరిత్ర ఉన్న, ప్రాధాన్యత కలిగిన ఇనుగుర్తిని రాజకీయాలకు అతీతంగా మరింత అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుదామన్నారు.పెట్రోలియం,సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యుడిగా వివిధ చమురు సంస్థల నుంచి నిధులు తీసుకువచ్చి ఇనుగుర్తి ప్రాథమిక,ఉన్నత పాఠశాల శాలలకు అధునాతన భవనాలను నిర్మించే ప్రయత్నాలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ సహకరించడం లేదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలంటూ కలెక్టర్ కు తగు ఆదేశాలివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డిని ఎంపీ రవిచంద్ర కోరారు.అదేవిధంగా తహశీల్దార్,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలకు, జూనియర్,డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చేయూతనివ్వాల్సిందిగా నరేందర్ రెడ్డికి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి చేశారు.ఇనుగుర్తిలో వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు తాను ప్రయత్నం చేశానని, ఇందుకోసం అవసరమైన ఐదెకరాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంపీ రవిచంద్ర పునరుద్ఘాటించారు.ఈ చుట్టుప్రక్కల గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుకు తప్పకుండా సహకరిస్తానని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ సందర్భంగా అతిథులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంటా సంజీవరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ మర్రి రంగారావు,మాల మహానాడు అధ్యక్షుడు లింగాల రవికుమార్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ రాంమూర్తి,పిల్లి సుధాకర్, సావిత్రమ్మ , సునీత,నాగరాజు,ఎల్లయ్య,వెంకన్న, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.ఇనుగుర్తిలో అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఎంపీ వద్దిరాజు తన సోదరులు కిషన్, దేవేందర్, వెంకటేశ్వర్లతో కలిసి చేయూతనందించారు.

## నకిలీ విత్తనాలను ప్రభుత్వం ముందే అరికట్టాలి

న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్





రైతాంగానికి విత్తనాలను ఎరువులను ప్రభుత్వమే నేరుగా సరఫరా చేయాలని ప్రైవేటు వ్యక్తుల చేత నకిలీ విత్తనాలను నివారించాలని ఇతర రాష్ట్రాల నుంచి కృత్రిమంగా తయారుచేసిన పత్తి మిరప గింజలు మార్కెట్లోకి వచ్చి రైతులను మోసం చేస్తూ విత్తనాలను అమ్మకం చేస్తున్నారని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అన్నారుప్రభుత్వం నేరుగా గుర్తించి ప్రభుత్వమే రైతులకు విత్తనాలను సబ్సిడీ కింద వ్యవసాయ అధికారుల చేత గ్రామాలలో సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాల నుండి గుంటూరు, మహారాష్ట్ర, హర్యానా లాంటి రాష్ట్రాల నుండి సరఫరా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని వారు అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రైతులను మోసం చేస్తున్న దళారులను ముందే పసిగట్టి నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు,

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న...

డిప్యూటీ తహశీల్దార్ అలవేలు మంగమ్మ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 3 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరూ మండల పరిధిలో ఉన్న నీలహళ్లి గ్రామంలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన రెవెన్యూ చట్టం "భూభారతి" అమల్లో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించామని డిప్యూటీ తాహశీల్దార్ అలవేలు మంగమ్మ తెలిపారు. ధరణికి బదులుగా భూభారతి అందుబాటులోకి వచ్చిందని ఈ సదస్సులో రైతులకు భూ సమస్యల గురించి అవగాహన కల్పించమన్నారు. భూ సమస్యలపై రైతుల నుంచి పలు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతు సంఘాల నాయకులు,రైతులు, యువత తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి తో రైతుల సమస్యలు పరిష్కారం

తాహసిల్దార్ మల్లికార్జున రావు గండీడ్ జూన్ 3
ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూభారతి సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ మల్లికార్జున రావు అన్నారు. మంగళవారం గండీడ్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ భూ సమస్యలు ఉన్నట్లయితే సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫామ్ లో పొందుపరిచిన సూచనల ప్రకారం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి.భూభారతిలో సమస్యను పరిష్కరించి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కొమిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభ, రెవెన్యూ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారిపంపిణీచేస్తున్నమోదిప్రభుత్వం

బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు, జూన్ లోనే మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం, ఒక మోదీ ప్రభుత్వనీకె సాధ్యమని అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాలను అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చే కేంద్ర ప్రభుత్వమే పేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదని రాబోయే వర్షకాలం దృష్టిలో పెట్టుకొని మూడు నెలల కు ఒకేసారి సరిపడే రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న మోదీ ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలుపుకుంటూన్నాను, అని వ్యాఖ్యఌంచారు, రాబోయే రోజుల్లో వర్షాలు వరదల వచ్చే అవకాశాలు ఉన్నందున బియ్యం రవాణా శాఖలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉండడంతో జూన్ జూలై ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం కోటను మాసంలోనే పేదలకు జోన్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక హాస్య వ్యక్తం చేశారు భారతదేశంలోనే చిట్టచివరి గ్రామాన్ని సైతం అభివృద్ధి చేసేది పేద ప్రజల ఆకలి తీర్చే మోది గారి కేంద్ర ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు, రేషన్ బియ్యం ఒకేసారి ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి అవకాశాన్ని రేషన్ కార్డులు కలిగిన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరడం జరిగింది.

# మర్రిగూడ మండలం ఎర్రగండ్లపల్లి శ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి సురబాంబ వనం ఎల్లమ్మ తల్లి దేవాలయం లో పుణ్యవచనం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ).





మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లిగ్రామంలో ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి సురభాంబ వనం ఎల్లమ్మ తల్లి దేవాలయంలో 07.06.2025 శనివారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు గణపతి పూజ పుణ్యవచనము మండప పూజా కాలష పూజ మూల విగ్రహములకు రుద్రభిషేకం నవగ్రహంఅలంకరణ పూర్ణహుతి హెూమం పంచసూక్త హెూమం రుద్ర హెూమం శిఖర కలశ ప్రతిష్ట పుర్ణహుతి మరియు తీర్థప్రసాదముల వితరన మధ్యాహ్నం 1.00 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం... 09.06 2025 సోమవారం స్వామివారికి పంచామృత అభిషేకం అలంకరణ అర్చన ఉదయం 8.00గంటలకు బోనాల శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మునుగోడు అభివృద్ధి ప్రదాత మునుగోడు ముద్దుబిడ్డ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆహ్వాని%శీ%చడం జరిగింది. అదే విధంగా శివన్నగూడెం నీలకంఠ రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ రాపోల్ యాదగిరిగారికి ఈరోజు యరగండ్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వారికి ఆహ్వాన పత్రిక ఇచ్చి కంటమహేశ్వర స్వామి ఉత్సవాల కార్యక్రమానికి రాగలరని ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్.కుక్కడుపు ముత్యాలు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నర్సింహరెడ్డి,మాధగోని మహేష్ గౌడ్ ,సిలివేరు యాదయ్య. గ్యార వెంకటేష్, యరగండ్లపల్లి గౌడ సంగం నాయకులు కుక్కడుపు వెంకటరమణ గౌడ్ ,జమ్ముల వెంకటేష్ గౌడ్ ,కుక్కడపు అంజయ్య గౌడ్. ఐతగోని శ్రీరాములు గౌడ్ ,తదితరులు పాల్గొనడం జరిగింది

# రైతులకు వరి, జొన్నమినీకిట్ల పంపిణీ

ప్రొఫెసర్ శ్రీధర్ చేతుల మీదుగా విత్తనాల పంపిణీ

కొందుర్గు, జూన్ 2 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన నూతన కార్యక్రమాల్లో భాగంగా, నాణ్యమైన విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రామ గ్రామానికి నాణ్యమైన విత్తనాల పంపిణీ" కార్యక్రమం కొందుర్గు మండల రైతు వేదికలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధిగా హాజరైన ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీధర్, రైతులకు విత్తనాల ప్రయోజనాలు, పంటల యాజమాన్య పద్ధతులపై విస్తృతంగా వివరాలు అందించారు. అనంతరం, 35 వరి మినీ కిట్లను (రకం: %ఖచీవీ% 1638), 26 పాలెం పచ్చ జొన్న కిట్లను (రకం: %శ్రీూ%-2) అర్హులైన రైతులకు పంపిణీ చేశారు. ఈ విత్తనాల ద్వారా లభించే దిగుబడిని ఇతర రైతులకు పంపిణీ చేసి, గ్రామీణ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏఈఓలు వాసవి, లక్ష్మీకాంత్, రమణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ విత్తనాల పంపిణీని రైతులు హర్షంతో స్వీకరించగా, మరిన్ని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు

# జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాణ్యమైన విత్తనాల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం రైతు వేదిక నందు ఆచార్య (ప్రొఫెసర్) జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనాలు" అను కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలాల్లోని ఎంపిక చేయబడిన ప్రతి రెవెన్యూ గ్రామానికి 3 రైతుల గానూ 10 కిలోల వరి విత్తన%శీ% కెఎన్ఎమ్-1638 సన్నరకం 3 కిలోల పెసర విత్తన ఎంజిజి -385 కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని గురించి మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన విత్తనాలను సరైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించారు. రెండు సీజన్ లకు కూడా విత్తనాలు అమ్ముకునే విధంగా చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ సరఫరా చేసిన వరి,పెసర విత్తనాలు సాగు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ ఒక రైతు నుంచి మిగతా రైతులు కొనే విధంగా నాణ్యమైన విత్తనాల తయారు చేసి రైతులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజయ్య పాల్గొన్నారు. మరియు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జీలుగా మరియు వరి విత్తనాల రైతులకు అందుబాటులో ఉన్నాయని ఇట్టి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్పిడీ సంజీవ రెడ్డి వివిధ క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# వచ్చే వర్షాకాలవ్యాధుల నియంత్రణపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల కలెక్టరేట్ వర్షాకాలం సమీపిస్తున్నందున జిల్లాలో కీటకజనిత వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్ తో కలిసి గూగుల్ మీట్ ద్వారా పంచాయతీరాజ్, మున్సిపల్, సంక్షేమం, వెనుకబడిన తరగతులు అభివృద్ధి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి శాఖల అధికారులు, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, విద్య, వైద్య శాఖల అధికారులు, వైద్యాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కీటకజనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్గున్యా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ జ్వరం బాధితులకు తమ పరిధిలోనే వైద్య సేవలు అందించాలని, రక్త పరీక్ష కిట్లు, మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ఇంటింటికి తిరిగి ఫ్రై డే డ్రై డే నిర్వహించేలా చైతన్యపరచాలని, నివాస పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదైన జ్వరం బాధితుల వివరాలను మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించాలని, తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న హైరిస్క్ ప్రాంతాలలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్ పిచికారీ కార్యక్రమాలు చేపట్టాలని, యాంటీ ల్వారాలను నిరోధించేందుకు ఇంటి చుట్టూ, పరిసర ప్రాంతాలలోని నీటి నిల్వలను తొలగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, త్రాగునీటి వనరులలో క్లోరినేషన్ చేయాలని తెలిపారు. సంక్షేమశాఖల అధికారులు తమ పరిధిలోని వసతి గృహాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేసేలా దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో 20 పడకలతో ప్రత్యేకంగా జ్వరం వార్డును ఏర్పాటు చేయాలని, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ సామాజిక ఆసుపత్రులలో సైతం తగు చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలలో, వసతిగృహాలలో కాలపరిమితి ముగిసిన మందులను ఉంచకూడదని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రులలో పాము, తేలు, కుక్క కాటు మందులను అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆధ్వర్యంలో ఎపిడమిక్ టీమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జ్వరం కేసులు అధికంగా నమోదవుతున్నందున వార్డుల వారిగా చర్యలు చేపట్టాలని, మున్సిపల్, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాల ఆర్.ఎం.ఓ. వివరాలు, మొబైల్ నంబర్లు ఆయా ఆసుపత్రులలో ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. పారిశుద్ధ్యం, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై మున్సిపాలిటీలు, గ్రామాలలో ప్రజలకు తెలిసే విధంగా టాం-టాం నిర్వహించాలని, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, కళాజాత కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను నిబంధనల ప్రకారం త్వరగా భర్తీ చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య-ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు, సబ్-యూనిట్ అధికారులు, వైద్యాధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు,

వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 03,






తెలంగాణ మాజీ మంత్రివర్యులు మరియు సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని, పటాన్చెరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ , బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, హరీష్ రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవని, ఆయన చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి స్పష్టంగా కనిపిస్తాయన్నారు. ఆయన జన్మదినాన్ని ప్రతి సంవత్సరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన ఘటనపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్లు కొలన్ బాల్ రెడ్డి , సోమిరెడ్డి , జిన్నారం వెంకటేష్ గౌడ్ గ, తొంటే అంజయ్య , శ్రీధర్ చారి , రాములు గౌడ్ , నాయికోటి రాజేష్ , మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హరీష్ రావు అభిమానులు, ఎండీర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలూరి జనార్ధన రెడ్డిని పరామర్శించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం వంగవీడు గ్రామంలో ఐలూరి జనార్ధన్ రెడ్డి ఇటీవల అస్వస్థత కు గురి అవ్వగా వారిని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని వారికి మనోధైర్యం కల్పించారు.పొంగులేటి వెంట డా.కోట రాంబాబు సూరంశెట్టి కిషోర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి ఐలూరి సత్యనారాయణ రెడ్డి యన్నం కోటేశ్వరరావు, కటికల సీతారాంరెడ్డి అద్దంకి రవి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ను నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లుల విషయంలో అధికారులు , గ్రామపంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేసి నిజమైన అర్హులను ఎంపిక చేయాలని ఎంతో మంది నిరుపేదలు ఇల్లు లేక పూరి గుడిసెల్లో , కిరాయిల్లో ఉంటున్నారు కావున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లులు విషయంలో నిజమైన నిరుపేదల కుటుంబాలను ఎంపిక చేయాలని పత్రిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను





## విద్యార్థుల ఎన్రోల్మెంట్ జాతాను ప్రారంభించిన కలెక్టర్ హనుమంత రావు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

టిఎస్యుటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థుల ఎన్రోల్మెంట్ జాతా ను యాదాద్రి భువనగిరి కలెక్టరేట్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావుకార్యక్రమంలో డీఈఓ కె.సత్యనారాయణ,ఏడి ప్రశాంత్ రెడ్డి,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ జేఏసి నాయకులు ఉపేందర్ రెడ్డి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాకయ్య జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య,మెతుకు సైదులు ,ఉపాధ్యక్షులు,జిల్లా కోశాధికారి,జిల్లా కార్యదర్శిలు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## సమీక్ష ఆర్ట్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ శిక్షణ శిబిరంముగింపు కార్యక్రమానికి హాజరైన ఎస్సై రాజశేఖర్

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)







రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్షా ఆర్ట్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూవిద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను, గురువులను, అకాడమీ చైర్ పర్సన్, అకాడమీ డైరెక్టర్ ను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.అనంతరం సమీక్షా ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీరాణి మాట్లాడుతూ, ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమ్మర్ క్లాస్ ప్రారంభించి ఈ రోజుతో 31 రోజులు విజయవంతం కావటం జరిగిందని, ఈ శిక్షణ శిబిరం సుమారు 70 మంది విద్యార్థులతో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఇంట్లో మొబైల్స్ కు పరిమితం కాకుండా ఈ శిబిరంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారని, అంతేకాకుండా మిగతా పిల్లలతో సంతోషంగా కలిసిపోవడం ఒంటరితనం నుండి బయటపడడం వంటివి నేర్చుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో 15 డిపార్ట్మెంట్స్లో సుమారు 70 మంది బాల బాలికలు వేసవి శిక్షణ శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొని సంతోషం వ్యక్తం చేసారని తెలిపారు.మానసిక ఉల్లాసానికి దృఢత్వానికి నిష్ణాతులైన కోచ్ లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.15 డిపార్ట్మెంట్స్ విజయవంతం కావటానికి సహకరించిన గురువులకు, పిల్లల పేరెంట్స్, ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సిస్టర్ శీన, హెడ్ మినిస్టర్ సిస్టర్ బ్లేస్సి,సిస్టర్ శశి ఫాల్, సిస్టర్ టెన్సి, మీడియా మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు 31 రోజుల్లో నేర్చుకున్న స్కిల్స్ ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు.వారు ప్రదర్శించిన స్కిల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు. అతిథుల చేతుల మీదుగా, మెడల్స్, మెమొంటోస్ ప్రశంసాపత్రాలను. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ రెండవ ఎస్సై లలిత, ఏ ఎస్ ఐ వెంకన్న,కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి మోహినుద్దీన్, కరాటే మాస్టర్ చైతన్య, యోగ మాస్టర్ ఎమ్మెస్సీ గర్మిళ్ల శ్రీనివాస్ రెడ్డి, షిరిడి సాయిబాబా నాటక కళామండలి ఫౌండర్ మాలకొండయ్య,కర్రసామ్ మాస్టర్ రాహుల్, మార్షల్ ఆర్ట్ మాస్టర్ భారతి, వెస్టన్ బ్రేక్ మాస్టర్ దుర్గా స్వామి, మాక్స్ కేర్ హాస్పిటల్ డాక్టర్ నాగరాజు, రాఘవేంద్ర పిల్లల హాస్పిటల్ డాక్టర్ సతీష్ కుమార్, వసుధ హాస్పిటల్ డైరెక్టర్ ప్రశాంత్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

టిఎస్యుటిఎఫ్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్యుటిఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రచార జాత సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని జై కేసారం, తంగడిపల్లి చౌటుప్పల్ పట్టణంలో ప్రచార జాతను నిర్వహించడం జరిగింది,ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలనిమన ఊరి పిల్లల్ని మన ఊరి ప్రభుత్వ బడిలోనే చేర్పించి చదివించాలనితెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ముక్కర్ల యాదయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. టిఎస్యుటీటఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థుల ఎన్రోల్మెంట్ ప్రచార జాతా ఉదయం భువనగిరి కలెక్టర్ ఎం హనుమంతరావు చేతులమీదుగా ప్రారంభమైనది. రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా సాగనున్నది. ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫామ్స్,నాణ్యమైన మధ్యాహ్న భోజనం మూడు రోజులు కోడిగుడ్లు, మూడు రోజులు రాగిజావ అందించబడుతుందని, డిజిటల్ బోధన జరుగుతుందని,విశాలమైన ఆట స్థలం,పక్కా తరగతి గదులు, సౌకర్యాలు ఉంటాయని ఖర్చు భారాలు లేకుండా పిల్లలందరినీ చేర్పించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే విద్యా బోధన ఉంటుందని అందుకే ప్రభుత్వ బడులలో విద్యార్థులు నమోదును పెంచి పాఠశాలలను పరిరక్షించుకుందామని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గోశిక కరుణాకర్ అన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధాన కార్యదర్శి మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు మమత జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు జిల్లా కార్యదర్శులు సుధర్మారెడ్డి కంచి రవికుమార్ వెంకట్ రెడ్డి,బండ నర్సిరెడ్డి దొడ్డి రవి గోపికృష్ణ మంకాల కుమారస్వామి నీలం శేఖర్ మధు బాబు సామాజిక,ఆర్థిక అంతరాలు లేని విద్యను ప్రజలు కోరుకోవాలని, ప్రభుత్వ బడులను పరిరక్షించాలని మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం గారు కోరడం జరిగింది. మండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జగన్ మండల కోశాధికారి షరీఫ్,సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు ప్రాథమిక పాఠశాల తంగడిపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ ప్రజా సంఘాల నాయకులు బత్తుల దశరథ కృష్ణయ్య, డివైఎఫ్ఐ నాయకులు విజయ్ భువనగిరి నుంచి వచ్చిన ఈ ప్రచార జాతాకు ఘనంగా స్వాగతం పలికారు.

## రైతు ను సన్మానించి అభినందించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మునుగోడు లోనే నిర్మించాలనే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి ఒక్కొక్క అడుగు తోడవుతుంది.సర్వే నెంబర్ 78లో నిర్మించ తలపెట్టిన ఈ పాఠశాలకు రైతులు స్వచ్ఛందంగా తమ అసైన్డ్ పట్టా భూములను ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు.మునుగోడు పట్టణానికి చెందిన మేడి ముత్తయ్య తమకున్న మూడు ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి ఇవ్వడంతో.మునుగోడు లోని క్యాంపు కార్యాలయములో మేడి ముత్తయ్యను సన్మానించి, ప్రత్యేక అభినందనలు తెలిపిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 03 (ప్రజాగొంతుక) : మియపూర్ డివిజన్ పరిధిలోని పటేల్ చెరువు సమీపంలో నూతనంగా భూగర్భ డ్రైనేజ్ లైన్ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి మంగళవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పటేల్ చెరువు సమీపంలో నూతనంగా భూగర్భ డ్రైనేజ్ లైన్ నిర్మాణం చేపట్టబోయే పరిసర ప్రాంతాలను మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగిందని భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, ఎఫ్ సి ఐ కాలనీలో ప్రజల నుండి వచ్చిన వినతి మెరకు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు తెలియజేయడం జరిగినది, డ్రైనేజీ సమస్య ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస తన దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతమని మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, భూగర్భ డ్రైనేజ్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ శ్రీకాంత్ అధికారులకు తెలియజేశారు.

# శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల స్థలం

# ఫెన్సింగ్ కూల్చివేసి కబ్జాకు యత్నం

**స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ స్తంభాల ఏర్పాటుకు యత్నం**

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, చందానగర్ డిప్యూటీ కమిషనర్లకు ఫిర్యాదు**

**ఫెన్సింగ్ కూల్చివేతపై క్రిమినల్ కేసు నమోదుకు డిప్యూటీ కమిషనర్ ఆదేశం**





శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 03 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లో కేటాయించిన భూమిలోకి అక్రమంగా ప్రవేశించిన కబ్జాదారులు స్థలం చుట్టూ రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ను తొలగించారు. స్థలం మధ్యలో నుంచి విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల నిర్మాణ పనులు చేపట్టాగా, సమాచారం అందుకున్న శేరిలింగంపల్లి జర్నలిస్టులు పనులను అడ్డుకొని విషయాన్ని మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీ, చందానగర్ డిప్యూటీ కమిషనర్, చందానగర్ కార్పొరేటర్ ఫిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చందానగర్ లోని సర్వే నెంబర్ 174 లో 1 ఎకరా స్థలాన్ని గతంలోనే కేటాయించిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు హద్దులు నిర్ణయించి, పొజిషన్ హ్యాండ్ ఓవర్ చేసిన ఈ స్థలం చుట్టూ జర్నలిస్టులు ఖడీలు ఏర్పాటు చేసి రక్షణ కోసం ఫెన్సింగ్ వేశారు. సోమవారం కొంతమంది కబ్జాదారులు ఫెన్సింగ్ కూల్చివేసి జర్నలిస్టుల ఇళ్ల స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారు. దీంతోపాటు ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్రైవేట్ స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి, జర్నలిస్టుల ఇళ్ల స్థలం మధ్యలో నుంచి స్తంభాలను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు విద్యుత్ శాఖ అధికారుల పనులను అడ్డుకొని మంగళవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారు. ఫెన్సింగ్ కూల్చివేతపై ఎమ్మెల్యే గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారుల తీరుపై జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క స్థలంలో ఉన్న విద్యుత్ లైన్ ను మార్చి తమ స్థలంలో స్తంభాలు ఏర్పాటు చేయడం చట్టవిరుద్ధమని ఏడీఈని ప్రశ్నించారు. దీంతో తప్పు తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు నాటిన స్తంభాలను తొలగించడంతో పాటు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫెన్సింగ్ కూల్చివేతపై శేరిలింగంపల్లి జర్నలిస్టులు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఫెన్సింగ్ కూల్చివేసిన వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చందానగర్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ల నాయకులు, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు పాల్గొన్నారు.




**భూ భారతి చట్టం పై నిర్వహించిన రెవెన్యూ సదస్సులో**

## పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 03 (ప్రజాగొంతుక) : భూమి సమస్యలు భూ భారతితో పరిష్కారం అవుతాయని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో శేరిలింగంపల్లి మండల డిప్యూటీ కలెక్టర్, తహసిల్దార్ వెంకా రెడ్డి, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ చంద్రారెడ్డి లతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండే విధంగా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. తమ వద్దకు వచ్చే అధికారులకు తమ సమస్యలను విన్నవించి పరిష్కరించుకునేందుకు ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సస్సులను3 వ తేదీ నుండి 6వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగునని, ఉదయం 10 గంటలకు నిర్దేశిత ప్రాంతంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమవు తాయని వెల్లడించారు. 3వ తేదీన గోపనపల్లి, నల్లగండ్ల, నానక్రాంగూడ గ్రామాలకు సంబంధించి గౌలిదొడ్డిలోని వార్డు కార్యాలయంలో, గుట్టల బేగంపేట్, ఇజ్జత్ నగర్, గఫూర్ నగర్, మాదాపూర్ గ్రామాలకు సంబంధించి మాదాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయ హిల్స్ లో గల వార్డు కార్యాలయంలో 4వ తేదీ ఉదయం 10 గంటలకు రాయదుర్గం కల్సా, రాయదుర్గం పాన్ ముఖా, రాయదుర్గం పైగా, దర్గాహుస్సేన్ షావలి, ఖాజాగూడా గ్రామాలకు సంబంధించి దర్గా హుస్సేన్ షావలిలోని వార్డు కార్యాలయంలో, మియాపూర్, రామన్నగూడ, మక్తా మహబూబ్ పేట్ గ్రామాలకు సంబంధించి మియాపూర్ లోని మయూరి నగర్ లోని వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయన్నారు. 5వ తేదీన ఉదయం 10 గంటలకు శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి గ్రామాలకు సంబంధించి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ వార్డు కార్యాలయంలో, తారా నగర్, చందానగర్ గ్రామాలకు సంబంధించి చందానగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రారంభమవుతాయి. చివరగా 6వ తేదీ ఉదయం 10 గంటలకు హాఫీజ్ పేట్, కొత్తగూడ, మదీనగూడ గ్రామాలకు సంబంధించి హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ లోని వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహిస్తారు అని, ఇట్టి సస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో, అధికారులు నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## నా భూమికి పట్టా ఇప్పించండి






ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని తప్పట్ల పోచయ్య హైదరాబాదులోని ప్రజాభవన్ లో ఫిర్యాదు చేసి, అనంతరం మాట్లాడుతూ నా వ్యవసాయ భూమి , 2015 సంవత్సరం నుండి రికార్డులో లేదని అధికారులు చెబుతున్నారు, నాకు గతంలో, భూ యజమాన్యకు హక్కు, పాత పాసుబుక్కులు మరియు,తో క పాస్ బుక్ లు తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట ఎమ్మార్వో ఆఫీసు చుట్టూ మరియు జనగామ కలెక్టర్కు పలుమార్లు ఫిర్యాదు చేసిన, ఫలితం లేదు, అన్నిఉన్న అధికారులు ఈ ముసలోడి బాధలు ఎవ్వరు అర్థం చేసుకోవడం లేదు అందుకోసం ఈరోజు హైదరాబాదులోని ప్రజా భవన్ లో నా యొక్క పత్రాలను అధికారుల కు ఇచ్చి, నా కష్టాన్ని చెప్పుకోవడం జరిగిందని కొన్ని సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదు, గతంలో కొంతమంది, అధికారులు డబ్బులు ఇస్తేనే నీ భూమి పాసుబుక్కులోకి ఎక్కిస్తామని చెప్పారు ,నా దగ్గర అంతా డబ్బు లేదు అన్నందుకు నా బుక్కును దూరం పెట్టి నన్ను చాలా ఇబ్బందులకు గురి చేసినారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆనాటి ఇందిరమ్మ మా దళితులకు భూములు ఇచ్చినారు, ఈనాటి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం, నా మీద దయ తలచి నా పాస్ బుక్కు ఇవ్వగలరని అన్నారు, గత సంవత్సరము 2024లో నా యొక్క భూమి నుండి బచ్చన్నపేట మండల తాసిల్దార్ కార్యాలయం కు కాలినడకన వెళ్లి అధికారుల కాళ్ళు మొక్కుతాను అని వేడుకున్న నా అయినా అధికారులు నా మాట పట్టించుకోలేదు, ఎంతమంది కొత్త ఎమ్మార్వోలు వచ్చి మీ భూమి పట్టా చెప్పడమే కానీ ఇంతవరకు ఎవరు చేయలేదని, అన్నారు,ఇప్పుడైనా ఒక దళితుడైన నాకు అధికారులకు దయతలిచి నా భూమి పట్టా ఇప్పించగలరని కోరారు.

